**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : **08.11.2019.**

## వెలుగు పథకం విఓఏలను తొలగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి.

వెలుగు పథకంలో విఓఏలుగా 3 సంవత్సరాల సర్వీసు పూర్తయినవారిని తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని సిపిఐ(ఎం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించి, విఓఏలకు ఉపాధి భద్రత కల్పించాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

మన రాష్ట్రంలో 27 వేల మందికి పైగా విఓఏలు గత 18 సంవత్సరాల నుండి గ్రామ సమాఖ్యల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలోను, గత ప్రభుత్వ హయాంలో కూడా విఓఏల ఉద్యోగాలకు భద్రత లేక అనేక ఆందోళనలు చేశారు. వైఎస్సార్‌సిపి అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన మంత్రివర్గ సమావేశం ది.30.05.2019 నాటికి ఎవరు ఏ ఉద్యోగంలో ఉంటే వారిని కొనసాగిస్తామని, ఏ ఒక్కరిని ఉద్యోగం నుండి తొలగించబోమని తీర్మానించింది.

కాని ఆ తీర్మానానికి భిన్నంగా 2012లో ఉమ్మడి రాష్ట్రంలో నాటి ప్రభుత్వం జారీ చేసిన విఓఏల తొలగింపు సర్క్యులర్ నెం.64-2911/సెర్ప్/పియం/గ్రామ సంఘం అసిస్టెంట్/04ను మరలా ఇప్పుడు విఓఏల తొలగింపు కోసం జారీ చేయడం సమంజసం కాదు.

కనుక ఈ ఉత్తర్వులను ఉపసంహరించుకొని విఓఏలకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నాము.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి